# మరోసారి రవితేజ, రామ్ బాక్సాఫీస్ పోటీ..

## అప్పుడు రెండూ హిట్.. మరి ఇప్పుడు?

రవితేజ, రామ్ మరోసారి బాక్సాఫీస్ వద్ద పోటీ పడనున్నారు. డబుల్ ఇస్మార్ట్ మూవీతో మిస్టర్ బచ్చన్ పోటీకి వచ్చింది. గతంలో ఓసారి ఇద్దరూ తలపడినప్పుడు రెండు సినిమాలు హిట్ అయ్యాయి. మరోసారి రవితేజ, రామ్ బాక్సాఫీస్ పోటీ.. అప్పుడు రెండూ హిట్.. మరి ఇప్పుడు?మాస్ మహారాజ రవితేజ, ఎనర్జిటిక్ హీరో ఉస్తాద్ రామ్? పోతినేని రెండేళ్లుగా బ్యాక్? టు బ్యాక్ ప్లాఫ్?లు ఎదుర్కొన్నారు. టైగర్ నాగేశ్వరరావు, ఈగల్ చిత్రాలు రవితేజను నిరాశ పరచగా.. స్కంద, వారియర్ రూపంలో రామ్?కు ఎదురుదెబ్బలు తగిలాయి. దీంతో ఈ ఇద్దరు హీరోలకు ఇప్పుడు హిట్ చాలా ముఖ్యంగా ఉంది. ఈ తరుణంలో బాక్సాఫీస్ వద్ద రవితేజ, రామ్ పోటీపడనున్నారు. రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీ రిలీజ్ డేట్ తాజాగా ఖరారైంది.మిస్టర్ బచ్చన్ వర్సెస్ డబుల్ ఇస్మార్ట్



మిస్టర్ బచ్చన్ సినిమాను ఆగస్టు 15వ తేదీన థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్టు మూవీ టీమ్ నేడు (జూలై 21) వెల్లడించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ మూవీ వస్తోంది. ఈ యాక్షన్ డ్రామా చిత్రానికి హరీశ్ శంకర్ దర్శకత్వం వహించారు. షో రీల్ అంటూ మిస్టర్ బచ్చన్ చిత్రం నుంచి వచ్చిన గ్లింప్స్ మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. మిరపకాయ తర్వాత రవితేజ – హరీశ్ కాంబో రిపీట్ అవుతుండడంతో మిస్టర్ బచ్చన్ చిత్రంపై మరింత హైప్ ఉంది.పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన డబుల్ ఇస్మార్ట్ సినిమా ఇప్పటికే ఆగస్టు 15 రిలీజ్ డేట్ కన్ఫార్మ్ చేసుకుంది. ఈ మూవీ నుంచి వచ్చిన రెండు మాస్ సాంగ్స్ బాగా పాపులర్ అయ్యాయి. మణిశర్మ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సూపర్ హిట్ అయిన ఇస్మార్ట్ శంకర్ మూవీకి సీక్వెల్?గా వస్తున్న డబుల్ ఇస్మార్ట్ చిత్రంపై అంచనాలు బాగానే ఉన్నాయి. బంపర్ ఓపెనింగ్ దక్కే అవకాశాలు కూడా ఉంటాయి.

ఇలా ఆగస్టు 15వ తేదీన మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో రవితేజ, రామ్ బాక్సాఫీస్ ఫైట్ ఉండనుంది. 2021లో వీరిద్దరూ పోటీ పడగా.. రెండు చిత్రాలు హిట్ అయ్యాయి.క్రాక్ వర్సెస్ రెడ్.. రెండూ హిట్2021 సంక్రాంతికి రవితేజ హీరోగా నటించిన క్రాక్, రామ్ పోతినేని 'రెడ్' చిత్రాలు తలపడ్డాయి. నాలుగు రోజుల వ్యవధిలోనే రిలీజ్ అయ్యాయి. అప్పుడు ఈ రెండూ హిట్ అయ్యాయి. క్రాక్ చిత్రం బ్లాక్?బస్టర్ కొట్టింది. రెడ్ మూవీ కూడా మోస్తరు హిట్ అయింది.మరోసారి..!ఇప్పుడు.. మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలు కూడా మంచి బజ్?తోనే వస్తున్నాయి. దీంతో ఈ ఏడాది ఆగస్టు 15న రిలీజ్ అయ్యే ఈ రెండు చిత్రాలకు ఓపెనింగ్ బాగానే ఉండే అవకాశం ఉంది. ఈసారి ఒకే రోజున రవితేజ, రామ్ వస్తున్నారు. పాజిటివ్ టాక్ వస్తే ఈ మరోసారి బాక్సాఫీస్ వద్ద రెండు సక్సెస్ సాధించే అవకాశం ఉంటుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.ఆగస్టు 15న మరిన్ని..నార్నే నితిన్, నయన్ సారిక హీరోహీరోయిన్లుగా నటించిన ఆయ్ చిత్రం కూడా ఆగస్టు 15వ తేదీన రిలీజ్ కానుంది. మ్యాడ్ మూవీతో నితిన్?కు మంచి క్రేజ్ రావడం, జీఏ2 పిక్చర్స్ నిర్మిస్తుండటంతో ఆయ్?పై కూడా ఆసక్తి ఉంది. నివేదా థామస్ ప్రధాన పాత్ర పోషిస్తున్న '35 చిన్న కథ కాదు' కూడా ఆగస్టు 15న రిలీజ్ కానుంది. తమిళ స్టార్ విక్రమ్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ చిత్రం తంగలాన్ కూడా తెలుగులో ఆగస్టు 15న విడుదల కానుంది. దీంతో ఈసారి ఇండిపెండెన్స్ డే రోజున బాక్సాఫీస్ పోరు రసవత్తరంగా మారింది. బాలీవుడ్ హారర్ మూవీ స్త్రీ 2 కూడా అదే రోజున రిలీజ్ కానుంది.



# హాస్పిటల్? నుంచి డిశ్చార్జి అయిన ఆర్.నారాయణమూర్తి




పీపుల్స్‌స్టార్, అభ్యుదయ చిత్రాల రూపకర్త, దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి హాస్పిటల్? నుంచి శనివారం డిశ్చార్జి అయ్యారు. గత బుధవారం స్వల్ప అస్వస్థతకు లోనయిన ఆయన హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. కాగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం కుదుటపడడంతో హాస్పిటల్? నుంచి డిశ్చార్జి అయినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయనకు వైద్యం అందించిన డాక్టర్, హాస్పిటల్ స్టాఫ్?కు కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్.నారాయణమూర్తిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం ఉదయం ఫోన్‌లో పరామర్శించారు. ఆర్ నారాయణ మూర్తికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాలుగా హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా విప్లవ సినిమాలతోపాటు సామాజిక నేపథ్యం ఉన్న సినిమాలు తెరకెక్కిస్తూ పీపుల్స్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నారు ఆర్ నారాయణమూర్తి.

# బిగ్?బాస్ 8 వచ్చేస్తోంది.. అఫీషియల్ అప్?డేట్ ఇచ్చిన స్టార్ మా

బిగ్?బాస్ తెలుగు 8వ సీజన్ సిద్ధమవుతోంది. ఈ తరుణంలో స్టార్ మా ఛానెల్ అధికారికంగా అప్?డేట్ ఇచ్చింది. లోగోను రివీల్ చేసింది. బిగ్?బాస్ 8 వచ్చేస్తోంది.. అఫీషియల్ అప్?డేట్ ఇచ్చిన స్టార్ మాటీవీ రియాల్టీ షో బిగ్?బాస్?కు ఫుల్ క్రేజ్ ఉంటుంది. ఇప్పటికే తెలుగులో 7 సీజన్లు జరిగాయి. ఇప్పుడు బిగ్?బాస్ తెలుగు 8వ సీజన్ వచ్చేస్తోంది. బిగ్?బాస్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ కొత్త సీజన్?పై స్టార్ మా ఛానెల్ ఎట్టకేలకు అప్?డేట్ ఇచ్చింది. ఈ సీజన్?కు కూడా సీనియర్ హీరో, కింగ్ నాగార్జున హోస్ట్‌గా ఉండనున్నారు. బిగ్?బాస్ తెలుగు 8 సీజన్?కు సంబంధించిన లోగోను స్టార్ మా ఛానెల్ నేడు (జూలై 21) విడుదల చేసింది. ఇన్ఫినిటీలా లోగోబిగ్?బాస్ 8వ సీజన్? లోగోలో '8'ని ఇన్ఫినిటీ సింబల్?లా రూపొందించింది స్టార్ మా ఛానెల్. ఈసారి ఈ లోగా మరింత కలర్‌ఫుల్?గా ఉంది. వెనుక ఉండే కన్ను ఆకారంతో పాటు ఇన్ఫినిటీలా ఉన్న '8' అంకె కూడా గ్రేడియంట్ కలర్లలో ఉంది. పింక్, ఎల్లో, బ్లూ షేడ్లలో ఈ లోగో ఉంది. అపరిమితైన ఎంటర్‌టైన్?మెంట్ అనేలా ఈ ఇన్ఫినిటీ సింబల్?ను పెట్టింది స్టార్ మా.

అందరూ ఎదురుచూస్తున్న బిగ్?బాస్ వచ్చేస్తోందంటూ స్టార్ మా ఛానెల్ సోషల్ మీడియాలో లోగో వీడియోను పోస్ట్ చేసింది. "మీరు.. మేము.. అందరం దీని కోసం




ఎదురుచూస్తున్నామని తెలుసు. అవును బిగ్?బాస్ ఈజ్ బ్యాక్. ఎనిమిదో సీజన్?కు సంబంధించిన సరికొత్త లోగోను తీసుకొస్తున్నాం" అంటూ స్టార్ మా సోషల్ మీడియాలో రాసుకొచ్చింది. త్వరలో 8 సీజన్ మొదలవనుందంటూ అఫీషియల్ అప్?డేట్ ఇచ్చేసింది.ఇన్ఫినిటీ ఫన్ అంటూ నాగార్జునబిగ్?బాస్ 8వ సీజన్ లోగోను హోస్ట్ కింగ్ నాగార్జున కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈసారి ఫన్, ఎంటర్‌టైన్?మెంట్ అపరిమితంగా ఉంటుందని చెప్పారు. "మేం ఎంటర్‌టైన్?మెంట్?ను మళ్లీ భారీగా తీసుకొస్తున్నాం. బిగ్?బాస్ సీజన్ 8 ఎపిక్ లోగోను తీసుకొచ్చేశాం. ఇన్ఫినిటీ ఫన్, ఎంటర్‌టైన్?మెంట్ కోసం మీరు సిద్ధంగా ఉన్నారా? అని నాగార్జున ట్వీట్ చేశారు.ఎప్పుడు మొదలవ్వొచ్చు?బిగ్?బాస్ తెలుగు 8వ సీజన్ ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ లేకపోతే సెప్టెంబర్ 8వ తేదీ ప్రారంభం అవుతుందనే రూమర్లు ఉన్నాయి. త్వరలోనే డేట్?ను స్టార్ మా అధికారికంగా ప్రకటించనుంది. స్టార్ మా ఛానెల్?తో పాటు డిజిటల్?గా డిస్నీ హాట్?స్టార్ ఓటీటీలో బిగ్?బాస్ ప్రసారం అవుతుంది.బిగ్?బాస్ 8వ సీజన్ కంటెస్టెంట్ల ఎంపికలో ప్రస్తుతం బిజీగా ఉంది మా టీవీ టీమ్. యాంకర్ రితూ చౌదరి, కమెడియన్ యాదమ్మ రాజు, సెలెబ్రిటీ ఆస్ట్రాలజర్ వేణుస్వామి, కుమారీ, యూట్యూబర్లు నిఖిల్, బంచిక్ బబ్లూ, నేత్ర, కుమారి ఆంటీ, బర్రెలక్క పేర్లు వినిపిస్తున్నాయి. మరికొందరుతోనూ చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. మరి 8వ సీజన్?లో ఎవరు పాల్గొంటారో చూడాలి.గత బిగ్?బాస్ 7వ సీజన్?లో రైతుబిడ్డ అంటూ కామన్ మ్యాన్?గా అడుగుపెట్టిన పల్లవి ప్రశాంత్ విజేతగా నిలిచాడు. టైటిల్ దక్కించుకున్నాడు. టీవీ యాక్టర్ అమర్ దీప్ చౌదరి రన్నరప్ అయ్యాడు. సీనియర్ నటుడు శివాజీ, ప్రిన్స్ యావర్, ప్రియాంక, అర్జున్ ఫైనల్స్ వరకు వెళ్లారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత బయట కూడా రచ్చ బాగానే జరిగింది.

# చిరు ఫ్యాన్స్‌కు క్రేజీ న్యూస్..

## మెగాస్టార్ 'విశ్వంభర' నుంచి టీజర్ అప్‌డేట్



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రెండు పాటలు, క్లైమాక్స్ షూట్ మిగిలిఉన్నట్లు తెలిపింది. ఈ సినిమాను 2025 సంక్రాంతి కానుకగా తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ మొదలుపెట్టనుంది చిత్రబృందం. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా టీజర్‌ను మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆగష్టు 22న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒక వేళ ఇదే నిజమైతే మెగా ఫ్యాన్స్‌కు ఇంతకంటే పెద్ద గిఫ్ట్ లేదని చెప్పవచ్చు. కాగా దీనిపై చిత్రయూనిట్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.ఈ చిత్రం రెండు పార్టులుగా రానున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్‌లో త్రిష కథానాయికగా ఉండగా.. రెండో భాగంలో ఓ కీలక పాత్ర కోసం సీనియర్ నటి ఖుష్బూ నటించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం మొదటగా హీరోయిన్ విజయశాంతిని సంప్రదించగా.. రాములమ్మ ఒకే చెప్పలేదని టాక్ నడిచింది. ఆ తర్వాత ఖుష్బూని సంప్రదించగా కథ బాగా నచ్చడంతో ఒకే చెప్పేశారనీ తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఎంఎం కీరవాణి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.

# 'మురారి' సినిమా ప్లాప్.. గట్టి కౌంటర్ ఇచ్చిన దర్శకుడు కృష్ణవంశీ



సూపర్ స్టార్ మహేశ్ బాబు బ్లాక్ బస్టర్ చిత్రం మురారి రీ రిలీజ్‌కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆగష్టు 09న ఈ సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి వెడ్డింగ్ కార్డులు కూడా వైరల్ అవుతున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక తెలుగు మీడియా వెబ్‌సైట్ చేసిన వ్యాఖ్యలకు కృష్ణవంశీ గట్టి కౌంటర్ ఇచ్చాడు.

ఒకేసారి ఇద్దరు దర్శకుల సినిమాలు రీ-రిలీజ్ కు రెడీ అవుతుంటే.. ఓ దర్శకుడిపై ప్రశంసలు, మరో దర్శకుడిపై విమర్శలు పడుతున్నాయి. గమ్మత్తైన విషయం ఏంటంటే.. ప్రశంసలు అందుకుంటున్న కృష్ణవంశీ మురారితో మహేష్ కు ఫ్లాప్ ఇవ్వగా.. విమర్శలు ఎదుర్కొంటున్న ఆర్జీవీ, శివతో నాగార్జునకు పెద్ద హిట్టిచ్చాడు. అని ఒక న్యూస్ వెబ్‌సైట్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చింది. అయితే దీనికి గట్టి కౌంటర్ ఇచ్చాడు దర్శకుడు కృష్ణవంశీ.హలో అండీ.. నేను మురారి సినిమా తూర్పుగోదావరి జిల్లా హక్కులకు సంబంధించి ఐదేళ్ల పాటు నిర్మాత ఎన్.రామలింగేశ్వరరావు దగ్గరి నుంచి రూ.55 లక్షలకు కొన్నాను. ఫస్ట్ రన్‌లో 1 కోటి 30 లక్షలు కలెక్షన్లు వచ్చాయి. ఒకవేళ కలెక్షన్లు సినిమా హిట్‌ను నిర్ణయిస్తే.. ఈ సినిమా ఫ్లాఫ్ లేదా సూపర్‌హిట్ అనేది మీరే నిర్ణయించుకోండి సర్. ధన్యవాదాలు' అని రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతుంది.మహేశ్ కెరీర్‌లో గుర్తుండిపోయే బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒకటి మురారి టాలీవుడ్ క్లాసికల్ దర్శకుడు కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో మహేశ్, సోనాలి బింద్రే హీరో హీరోయిన్‌లుగా నటించారు. 2001లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా టాలీవుడ్ నుంచి వచ్చిన ఆల్ టైం క్లాసిక్‌లలో ఒకటిగా నిలిచింది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com